రైతే దేశానికి బరోసం
వ్యవసాయమే ప్రగత్రికి బాటవి

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతుక్వల కోసం...
రైతుక్వం గోంతుక

- సంచిక : 01
- సంచిక : 01
- తేదీ : 27-08-2026 బుధవారం
- పేజీలు : 08


# ఆదిద్రిత




వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )

వ్యవసాయ సమాచారం | పంటల సమాచారం | వాతావరణ వమాచారం | ప్రభుత్వ పథకాలు | ఉపాఫ్వంరర్థగప సలహాలు | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయ అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | చనోశ చ్రత | సమృద్ధి భారత్

Follow Us :


## వాన కురిసింది.. పంట మురిసింది.. వర్షాలు



కంభంలో జీవం పోసుకున్న పసుపు... వర్షానికి కలకలరాడుతున్న అరటీ...

నిన్నటి వరకు ఎలనినో ప్రభావంతో వర్షం లేక ఎండిపోతున్న పంటలకు రెండు రోజులుగా కురిసిన వాన పంటలకు జీవం పోసింది.. రైతులకు ఆనందం పంచింది.. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. మరో మూడ రోజులపాటు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనావేసింది.. అయితే., వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

ఏపీలోని చాలా ప్రాంతాాలతోపాటు.. మార్కాపురం జిల్లా కంభం వ్యవసాయ సబ్ డివిజనలో వర్షాలు లేక వేసిన పంటలు బెట్టదశకు వచ్చాయి. పంటలు ఎండిపోతాయన్న భయంతో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిన్న తెల్లవారుజామున కంభం చుట్టుపక్కల ప్రాంతంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి ఎంది పోయందుకు సిద్ధంగా ఉన్న పంటలన్నీ జీవం పోసుకుని కలకకలాడుతున్నాయి.

ఈ ఎలినో ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరించినట్టుగానే ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభం కావాల్సిన వర్షాల జాడ లేకుండా పోయంది. అగస్టు నెల చివరి వారం ముగుస్తున్నా చినుకు జాడ కనిపించలేదు. మార్కాపురంజిల్లాలోని కంభం, అర్ధవీడు, బేసహారిపేట మండలాలలో వేసిన కంది, పసుపు, పత్తి, అరటి, మిరప, వరి పంటలు వర్షాలు లేక, పొడి వాతావరణ ప్రభావం వల్ల దోవ పోటుకు గురుమతున్నాయి. ఇక వర్షం కురిసే అవకాశం లేదన్న నిరాశతో ఉన్న రైతులకు అనుకోని అతిధిలా వచ్చిన వర్షం స్వాంతన చేకూర్చింది.

సోమవారం తెల్లవారుజామున కంభం మండలంలో 16. 4 మి.మీ, బేసహారిపేట మండలంలో 12.8 మి.మీ, అర్ధవీడు మండలంలో 4.2 మి.మీ వర్షపాతం కురవడంతో దోవపోటు బారి నుంది పంటలు బయటపడ్డాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ముస్ముందు కూడా వర్షాలు కురిస్తే తమ పంటలకు తిరుగుండదని తెర్బొంటున్నారు. అయితే.. వచ్చే రెండు రోజులు కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంటుండడంతో అన్నదాతలు హర్షం వ్యక్తంచేశారు.

## భారీగా పెరిగిన బియ్యం ధరలు

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల సామాన్య మరియు మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోంది. తాజుగా ప్రధాన ఆహారమైన బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకడంతో పంటగది బడ్జెట్. తలకిందులమతోంది.



### నిత్యావసరాల భారం: బియ్యం ధరల పెరుగుదల వివరాలు

రాష్ట్రంలో వివిధ రకాల బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. హెచ్చేఎంటి (HMT), వీపీటి (BPT), తెలంగాణ సోనాతో పాటు ప్రముఖ జైశ్రీరామ్ బ్రాండ్ రైస్ ధరలు ఒక్కసారిగా దూసుకెళ్లాయి. మార్కెట్లో ఈ రకం బియ్యం క్వింటాల్‌పై ఏకంగా రూ.1,000 నుంచి రూ.1,200 వరకు పెరగడం గమనార్హం.

### కిలోకు రూ.60 నుంచి రూ.70కి చేరిక

గతంలో నాణ్యతను బట్టి వివిధ రకాల బియ్యం కిలో రూ.40 నుంచి రూ.50 మధ్య విక్రయించబడేవి. కానీ ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ పేరుతో వ్యాపారులు వీటి ధరలను అమాంతం పెంచేశారు. ఫలితంగా రిటైల్ మార్కెట్లో కిలో బియ్యం ధర రూ.60 నుండి రూ.70 వరకు పలుకుతోంది.

### కారణాలు మరియు భవిష్యత్ అంచనాలు

వాతావరణ మార్పులు, ముఖ్యంగా ఎలనినో ప్రభావం వల్ల వరి సాగు గణనీయంగా తగ్గిందనే సాకుతో వ్యాపారులు కృత్రిమ డిమాండ్‌ను సృష్టిస్తూ ధరలు పెంచుతున్నట్లు మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో బియ్యం రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.



## మన్యంలో 'మిరియాల' సిరి



ఏజెన్సీ (మన్యం) అనగానే అందరికి ముందుగా గుర్తొచేది కాఫీ తోటలే. కానీ, ఇప్పుడు ఆ కాఫీకి అంతరపంటగా పరిచయమైన 'మిరియాల' పంట గిరిజన రైతుల ఇంట సిరులు కురిపిస్తోంది. ప్రధాన పంట అయిన కాఫీ కంటే మిరియాల ద్వారానే రైతులు అత్యధిక లాభాలు అర్జిస్తున్నారు. ఈ పంటకు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ పెరుగుతుండటంతో గిరిజనులు దీని సాగుపై అమితమెన అసక్తి కనపరుస్తున్నారు.

- అంతర్జాతీయ మార్కెట్లో మిరియాలకు మంచి డిమాండ్
- అంతరపంటగా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు
- గిరిజన రైతుల అభివృద్ధికి మిరియాలు బంగారు బాట



### లక్ష ఎకరాల్లో సాగు:

కేంద్ర కాఫీ బోర్డు, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉమ్మడిగా మన్యంలోని కాఫీ తోటల్లో అంతరపంటగా మిరియాల సాగును ప్రోత్సహిస్తున్నాయి. అధికారుల ప్రోత్సాహం, లాభాలు అధికంగా వస్తుండటంతో రైతులు కాఫీతో సరేసమానంగా మిరియాల సాగుకు ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం మన్యం వ్యాప్తంగా సుమారు 2.52 లక్షల ఎకరాల్లో కాఫీ సాగమతోంది. అందులో ఏకంగా లక్ష ఎకరాలకు పైగా విస్తర్ణంలో అంతరపంటగా మిరియాలు సాగమతున్నాయి. చింతపల్లి, గూడెంకొత్తవీధి, పాడేరు, అరకు, అనంతగిరి తదితర ప్రాంతాల్లోని కాఫీ తోటల్లో వీటిని విరివిగా పండిస్తున్నారు. మన్యం నుంచి ఏటా సగటున 3,300 మెట్రిక్ టన్నుల మిరియాల ఉత్పత్తి జరుగుతోంది.